05ATP27_05ATP27.qxd 22-12-2023 PM 10:53 Page 1



## ఆర్టీసీ డిపో ముందు ఎన్ఎంయూపి డిమాండ్స్ డే

### -డిమాండ్స్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఉద్యోగులు

ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్

ఆర్టీసీ డిపో ముందు ఏపీ పీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ శుక్రవారం తెల్లవారుజామున డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించింది. అసోసియేషన్ సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు ఉద్యోగులు డిమాండ్స్ బ్యాడ్జీలు ధరించి డిపో ప్రధాన గేటు ముందు నిరసన తెలిపారు. డిపో కార్యదర్శి యం.నారాయణస్వామి మాట్లాడుతూ చిన్న చిన్న కేసులలో ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు ఆపి యండి ఇచ్చిన సర్క్యులర్ నంబర్ 1/2019ను అన్ని డిపోలలో అమలు చేయాలన్నారు. క్యాడర్ స్ట్రెంగ్థ్ పేరుతో సిబ్బందిని తగ్గించడం ఆపి 2011 నామ్స్ ప్రకారం అన్ని కేటగిరీల్లో పదోన్నతులు ఇవ్వాలని, ఈపీఎస్ 95 లేదా సీపీఎస్‌కు ఆప్షన్‌ను ఎప్పుడైనా ఇచ్చుకునే అవకాశం కల్పించాలని, ఈహెచ్ఎస్ నుంచి ఏపీపీటీడీ ఉద్యోగులను మినహాయించి పాత పద్దతిలో వైద్య సౌకర్యం కల్పించాలని మెమోరాండమ్‌లోని 58 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎర్రిస్వామి, రవిశంకర్, ఎల్.వి.స్వామి, శ్రీనివాసులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ టౌన్ బ్యాంకు ఇంచార్జ్ ప్రసిడెంట్‌గా చంగల మహేష్

### -అధ్యక్షుడు సాదు కుళ్లాయిస్వామి రాజీనామా ఆమోదం

ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



చంగల మహేష్

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఇంచార్జ్ ప్రసిడెంట్‌గా చంగల మహేష్ నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా కో ఆపరేటివ్ అధికారి ఉత్తర్వులు వెలువరించారు. బ్యాంకు ప్రసిడెంట్ సాదు కుళ్లాయిస్వామి గతనెల 7న ఉరవకొండలో, 22న డీసీఓ కార్యాలయాల్లో రాజీనామా సమర్పించిన క్రమంలో ఆయన రాజీనామాను ఎట్టకేలకు అధికారులు ఆమోదించారు. ఈక్రమంలో బ్యాంకు పాలనా వ్యవహారాలు కుంటుపడకుండా వైస్ ప్రసిడెంట్ చంగల మహేష్‌కు ఇంచార్జ్ ప్రసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా చంగల మహేష్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను చేతనైనంతమేర సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు.

## ఏవీఆర్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

### -ఆకట్టుకున్న విద్యార్థులు చేసిన వివిధ నామూనాలు

ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



నమూనాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ విక్రమ్

పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం జాతీయ గణితశాస్త్ర దినోత్సవం ఘనంగా జరిగింది. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిను పురస్కరించు కొని ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు గణితశాస్త్రానికి నిజజీవితా నికి సంబంధించిన టువంటి వివిధ రకాల నమూనాలను తయారుచేసి ప్రదర్శించగా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు మాట్లాడుతూ శ్రీనివాస రామనుజన్ గణితశాస్త్రానికి ఎనలేని సేవ చేశారని ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని పిలుపునిచ్చారు.

## బిక్షాటన చేపట్టిన అంగన్వాడీ కార్యకర్తలు...

కణేకల్లు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:



బిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు...

మండల కేంద్రంలో అంగన్వాడీల ధర్నాలో భాగంగా శుక్రవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోరి నాగరాజు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధుల గుండా తిరుగుతూ అంగడి నందు అంగన్వాడీలు బిక్షాటన చేపట్టారు. అనంతరం రోడ్డుపైనే వంటావార్పు చేసుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు మాట్లాడుతూ న్యాయమైన మా కోరికలు తీర్చమని ఎన్నో విధాలుగా ప్రభుత్వానికి చెప్పినా పట్టించుకోలేదన్నారు. పోరాటాలతోనే మా న్యాయమైన కోర్కెలు సాధించుకునేందుకు రోడ్డుపైకి వచ్చామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు సంపూర్ణంగా చేర్చే బాధ్యత తీసుకున్న అంగన్వాడీలకు ఎన్నికల ముందు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల మేరకు మేము నెరవేర్చేమని అడుగుతున్నామన్నారు. హామీలు నెవేర్చకుండా మాపై కక్షకట్టి ధర్నాన్ని నిర్వీర్యం చేయాలని నానా విధాలుగా అధికారులు, నాయకులు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం దిగివచ్చి మా న్యాయమైన కోరికలు తీర్చే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రశక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్యకర్తలు, వర్కర్లు పాల్గొన్నారు.

## మండలంలో వివిధ గ్రామాల్లో వీక్షిత్‌భారత్ సంకల్పయాత్ర...

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:



కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు..

మండల పరిధిలో కెంచానపల్లి, వేపరాళ గ్రామాల్లో వీక్షిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ రకాల పథకాలు లబ్దిదారులకు చేరువ అయ్యేలా మరియు ఇదివరకే లబ్ధిపొందిన లబ్దిదారుల సంతృప్తిని తెలియజేయుటకు వీక్షిత్‌భారత్ సంకల్పయాత్ర ద్వారా ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రసంగం, విడియోను గ్రామస్థులకు ప్రదర్శించారు. అలాగే వివిధ రకాలైన వైద్య పరీక్షలు మరియు ఉచిత గ్యాస్ సిలెండర్లు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, అధికారులు పాల్గొన్నారు.

## వాలంటెర్ల పోస్టులకు అభ్యర్థుల కరువు...

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాలంటెర్ల పోస్టులకు అభ్యర్థులు కరువైయారు. మండలపరిధిలో ఆవులదట్ల గ్రామ పంచాయితీలో వాలంటెర్లపోస్టు ఒక్కటి ఖాలీగా ఉందని మండల ప్రజా పరిషత్ అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నిరుద్యోగ యువతీ యువకులు ఎగబడి దరఖాస్తుచేసుకునే పరిస్థితులుఉండగా వాలంటెర్లపోస్టు మనకెందుకని మొఖం చాటేసి ఉన్నట్లు అభిప్రాయం తెలుస్తోంది. ఒకపోస్టుకు ఒక అభ్యర్థి మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. విధిలేని పరిస్థితుల్లో ఏమిచేయలేక ఈ పోస్టుకు ముఖాముఖి ఉందని ఎంపిడిఓ ప్రకటించారు. నేడు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి మండల ప్రజా పరిషత్ కార్యాలయంనకు ఉదయం 10.30నిమిషాలకు ఎంపిక కమిటి ఉంటుందని అభ్యర్థి తమ వెంట విద్యార్హత దృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులదృవీకరణ పత్రం తీసుకుని రావాలని ఆయన ప్రకటించారు.

## ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

శెట్టూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో ఇంతకు ముందు కంటి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. వారికి అవసరమైన కంటి అద్దాలు మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆశీస్సులతో శుక్రవారం పెరుగుపాళ్యం సచివాలయంలో తీన్మార్ సర్పంచు పెరుగు తిమ్మరాజు ఆధ్వర్యంలో 58 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్, వాలెంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.

## తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రోడ్డెక్కిన అంగన్వాడీలు...

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

గత 11రోజుల నుండి తాము తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిస్తూ నిరసనలు తెలుపుతున్నా తమ గోడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పట్టించుకోవడం లేదని అందుకే రోడ్డుకు అడ్డంగా నిలబడుతున్నామని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. తమకు గౌరవ వేతనం వద్దని, కనీస వేతనం కావాలని, అద్దెభవనం అద్దెలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని తదితర సమస్యలపై పోరాటం చేస్తున్నామని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తెలియజేశారు.

## నసనకోట గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు తీసుకున్న అమీనా..

### - పదిలో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తా..

రామగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రిన్సిపాల్ అమీనా

రామగిరి మండలంలోని నసనకోటలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బిసి బడుగు బలహీన వర్గాలకు అండగా గురకుల పాఠశాలలను నిర్మించడం జరిగింది. మ హాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలకు నూతన ప్రిన్సిపాల్‌గా అమీనా బేగం గురువారం బాధ్యతలను తీసుకున్నారు. ప్రిన్సిపాల్ అమీనా విలేకరులతో మాట్లాడుతూ.. నేను అన్నమయ్య జిల్లా కలికిరి మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో పిజిటి హిందీ ఉపాధ్యాయునిగా పనిచేసే దాన్ని, ప్రమోషన్‌లో భాగంగా ఇక్కడికి ప్రిన్సిపాల్‌గా నియమించబడ్డానని ఆమె తెలిపారు. 10లో 100 శాతం ఉత్తీర్ణతకు గురి చేస్తానని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్‌కు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

పెనుకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



గణిత దినోత్సవ వే డుకలు ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రగతి గ్లోబల్ జెన్ విద్యా సంస్థలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా గణిత శాస్త్ర ప్రదర్శనలు, నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. మనిషి జీవితమంతా లెక్కలతో కూడుకున్నదని, విద్యార్థులు వారి జీవితంలో భారతీయ గణిత శాస్త్ర వేత్తలంతా స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమాన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు మంజువాణి, డైరెక్టర్స్ సాయి సృజన, సాయి శ్రీధర్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా శ్రీరామశోభాయాత్ర

గుత్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఘనంగా శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

అయోధ్యలో నూతనంగా నిర్మిస్తున్న రామమందిరంలో విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో రామజన్మభూమి తీర్థక్షేత్ర ఆధ్వర్యంలో శ్రీరామశోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోట ప్రాంతంలోని రామస్వామి దేవస్థానం నుండి సీతారామసమేత లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలను ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు జై శ్రీరామ్ నామస్మరణతో పెద్దఎత్తున బైకుర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా, వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి, దేవస్థానం సభ్యులు ప్రసాద్, బాచి, చక్రపాణి, కుళ్లాయిస్వామినాయుడు, ప్రముఖులు, పెద్దఎత్తున హిందువులు పాల్గొన్నారు.

## గుత్తిలో రాస్తారోకో

గుత్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



రాస్తారోకో చేస్తున్న దృశ్యం

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అంగన్‌వాడివర్కర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కళ్లబొల్లి మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమాన్ని విరమించమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిర్మల, మల్లేష్, రమేష్, రామకృష్ణ, నాగరాజు, సూర్యనారాయణ, పార్వతి, కళ్యాణి, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానాన్ని పరిశీలించిన కమీషనర్

గుత్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మైదానాన్ని కమీషనర్ పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలో ఈ నెల 26 నుండి జరగనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహణ ఏర్పాట్లను శుక్రవారం కమీషనర్ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పలు క్రీడామైదానాలను పరిశీలించి పోటీలకు అనువుగా తగు ఏర్పాట్లు చేయాలంటూ మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు రిజిస్టర్ చేసుకున్న క్రీడాకారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామకోటిని అభినందించిన చంద్రబాబు

పుట్టపర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



నారా చంద్రబాబు నాయుడుతో సామకోటి ఆదినారాయణ

శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణను తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించినట్లు తెలియజేశారు. గురువారం విజయవాడలోని మంగళగిరి పార్టీ కార్యాలయంలో చంద్రాబాబు నాయుడును తన అనుచర గణంతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశ్శాలువతో సత్కరించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలో చేస్తున్న పార్టీ కార్యక్రమాలను వివరించడం జరిగిందనా న్నరు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండమెజారిటీతో గెలిపించుకునేందకు కృషి చేస్తున్నామని, పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత కల్పించాల్సిందిగా వివరించానన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన చంద్రబాబు నాయుడు పార్టీ అభివృద్ధి పాటు పడాలని, పార్టీ కష్టకాలంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని, మీకు తగిన గుర్తింపు వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మున్సిపల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు

పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం నందు విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని సుబ్బరాజ్ అపార్ట్‌మెంట్‌పై ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గణేష్ కూడలిలో సుబ్బరాజు అపార్ట్‌మెంట్స్ అక్రమంగా నిర్మించి అమ్మినట్లు విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయగా విజిలెన్స్ సిఐ రామారావు, హెడ్‌కానిస్టేబుల్ మారన్న, డిఇ యోగేష్‌బాబులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. నాలుగు అంతస్తుల అపార్ట్‌మెంట్‌కు సంబంధించి అనుమతులు తీసుకున్నారా?లేదా? అన్న కోణంలో రికార్డులను పరిశీలించారు. అదే విధంగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బ్యాంకులలో ఈ మేరకు సంబంధించి తనిఖీలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడైనా అక్రమాలు జరిగి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిపై కూడా విచారిస్తామని సిఐ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని, దీనిపై బిజినెస్ ఎన్ఫోర్స్‌మెంట్ వారు మరింత లోతుగా విచారణ జరిపితే అవకతవకలు బయటపడతాయని స్థానికులు పేర్కొన్నారు.

## ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

### - ఈవిఎం, వివిప్యాట్‌లపై అవగాహన కల్పించిన డిటి

కొత్తచెరువు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ఈవిఎం, వివిప్యాట్‌లపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఓటు హక్కును ప్రతి ఒక్క పౌరుడూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ స్వాతి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని దర్గావీధిలో ఈవిఎం, వివిప్యాట్‌లపై ఆమె ప్రత్యేక ప్రచార రథం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, త్వరలో జరిగబోయే 2024ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జనవరి 01, 2024 తేదినాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఈవిఎంలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ప్రజా స్వామ్యంలో పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా స్థిరమైన ప్రభుత్వం ఏర్పడి, సుస్థిర పాలన సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు వేణు, శీన, సచివాలయ సిబ్బంది, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు జీవిత ధృవీకరణ పత్రాలు అందించండి

పుట్టపర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అందరూ 2024 సంవత్సరానికి తమ యొక్క జీవిత ధృవీకరణ పత్రాలను జనవరి 1,2024 నుండి ఫిబ్రవరి 29,2024వ తేదిలోపు తమ సమీపంలోని ఉపఖజానా కార్యాలయంలో కానీ, మీసేవ సెంట్ ద్వారా కానీ, ఆన్‌లైన్ పద్ధతిలో జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా సమర్పించాలని జిల్లా ట్రెజరీ అధికారి నాగమల్లిక శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అదే విధంగా భారత తపాలా బ్యాంకు శాఖ వారు కూడా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లను ఉద్దేశించి నామమాత్రపు రుసుముతో తపాలా కార్యాలయముల యందు కౌంటర్లు మరియు పెన్షనర్ల యొక్క ఇంటి వద్దకే వచ్చి జీవిత ధృవీకరణ పత్రాలు స్వీకరించే సేవలను ప్రారంభించారని, కావున పెన్షనర్లు ఇది గమనించి తపాల శాఖ యొక్క సేవలను కూడా వినియోగించుకోవాలని ఆమె తెలియజేశారు.

## వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), డిసెంబర్ 22, ప్రభాతవార్త



గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి గ్రామంలో అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులుఅందరూ గ్రామంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడకు చెందిన కెరటం టి.డి.కృష్ణసుమన్ రెడ్డి తన వంతుగా రూ.10వేల రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయనకు అయ్యప్ప మాలధారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పార్లమెంటులో బంజారాల గళం వినిపించడం హర్షణీయం

### -సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి

ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



బంజారా సంఘం ప్రతినిధి ఎస్.కె.సుబ్రమణ్యం నాయక్

15 కోట్ల బంజారాల ఆరాధ్య దైవమైన సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిను (ఫిబ్రవరి 14, 15) జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు సభ్యుడు అరవింద్ బంజారాల గళం వినిపించడం హర్షణీయమని సేవాలాల్ ఉత్సవ ప్రచార కన్వీనర్, బంజారా సంఘం ప్రతినిధి ఎస్.కె.సుబ్రమణ్యంనాయక్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ సేవాలాల్ జయంతిను సెలవు దినంగా ప్రకటించి గోర్ బోలి బాషను రాజ్యాంగంలోని షెడ్యూల్ 8లో చేర్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బంజారాల సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగు కాకుండా ప్రత్యేక తండా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని, సేవాలాల్ జయంతి ఉత్సవాలకు 100 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ విషయమై ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న దీపిక

చిలమత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



పథకాలను వివరిస్తున్న దీపిక

మండలంలోని టేకులోడులో ఎంపిటిసి కవిత భాస్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో హిందూపురం వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపిక గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, వారి కుటుంబాలకు అందుతు న్న సంక్షేమ లబ్ది వివరాలను వివరిస్తూ ముందుకు సాగారు. అందరినిఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షే మ పథకాలు అందుతున్నాయా లేదా రాకపోతే ఎందుకు రాలేదని ప్రజలను, వాలంటీర్లను అధికారులను అడిగి సంక్షేమ పథకాలు అందని వారికి కూడా అందేలా చూడాలని అధికారులకు సూచించారు. టేకులోడు గ్రామానికి చెందిన చాకలి బాలమ్మ కుటుంబానికి జగనన్న నవరత్నాల్లో భాగంగా 4 సంవత్సరాలుగా 7,00,986 రూపాయలు లబ్ది చేకూరిందని తెలియచేశారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఏనాడు ఈ విధంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను పట్టించుకోలేదని, ఈ సారి 2024 ఎన్నికల్లో లోకల అభ్యర్థి అయిన బిసి మహిళ టిఎన్ దీపికను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని గ్రామ ప్రజలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో దివాకర్‌రెడ్డి, ఎంపిటిసి సలాంషాకీర్, నాయకులు సదాశివరెడ్డి, శెట్టిపల్లి రవీంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శేషాద్రిరెడ్డి, జబీవుల్లా, ఆదినారాయణప్ప, రామలింగారెడ్డి, ఈడిగ వెంకటేశులు, నరేంద్ర, శ్రీరామ్‌రెడ్డి, గోపాల్, రవీంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గోవిందప్ప, ఆర్.వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, సుబ్బరాయప్ప, గజేంద్ర, నాగభూషణ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అమరప్ప, విజయలక్ష్మి, సుజాతమ్మ, తదితర నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

హిందూపురం , డిసెంబర్ 22 ప్రభాతవార్త




మాట్లాడుతున్న బాబావలి

డిసెంబర్ 27,28,29 తేదీల్లో కాకినాడలో జరిగే ఎస్ఎఫ్ఐ 24వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం అనునిత్యం పోరాడుతూ గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకునేందుకు భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తుందని ఈ మహాసభలకు జిల్లా నుండి ప్రతినిధులు హాజరవుతారని కావునా ప్రతి ఒక్కరూ మహాసభల్లో పాల్గొని విజయవంతం చేయాలని బాబావలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయచంద్ర, బాబాఫకృద్దీన్, హేమంత్, శేషుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

చిలమత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన సందర్భంగా జరుగు కార్యక్రమాలకు కావాల్సిన రూట్‌మ్యాప్‌ను పరిశీలించుటకు చిలమత్తూరుకు విచ్చేసిన ఎంపి రెడ్డప్ప, బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి, వెంకట్‌రెడ్డియాదవ్, కొండవీటి నాగభూషణ, జింక వెంకటచలపతి, కుమారరాజు స్థానిక పార్టీ కార్యాలయంలో శు క్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పురుషోత్తంరెడ్డి, కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గోవిందా..గోవిందా అంటూ అంగన్‌వాడీల నిరసన

చిలమత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త



నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

చిలమత్తూరు మండల కేంద్రం అంగన్‌వాడీల గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. 11వ రోజు సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ రోడ్డుపై చెవిలో పూలు పెట్టుకుని రాస్తారోకో చేశారు. ముఖ్యమంత్రి వేతనాలు పెంచుతామన్నారు గోవిందా, రిటైర్‌మ్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామన్నారు గోవిందా, పిఎఫ్, ఈఎస్ఐ ఇస్తామన్నారు గోవిందా, వచ్చేఎన్నికల్లో మీ ప్రభుత్వం గోవిందా అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, అంగన్‌వాడివర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి, రామతులసి, పద్మావతి, జయమ్మ, వనజ, సునీత, మాలిని, ఈశ్వరమ్మ, శారద, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల నిరసన

లేపాక్షి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపతున్న అంగన్‌వాడీలు

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న దీక్షలు శుక్రవారంతో 11వ రోజుకు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షిలో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు తీర్చేందుకు ముందుకు రాకపోవడం ఆశ్చర్యకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో అంగన్‌వాడీలు భాగస్వాములు అవుతారన్నారు. అంగన్‌వాడీలు చాలీచాలని జీతాలతో జీవితాన్ని కుటుంబాన్ని వెల్లదీస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ప్రభుత్వ పథకాలపై చూపిస్తున్న శ్రద్ధ ఒక శాతం అంగన్‌వాడీలపై చూపించాలని వారు పేర్కొన్నారు. అంగన్‌వాడి సంఘం నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు విధుల్లోకి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నరసింహులు, సిఐటియు నాయకులు రాజప్ప, ఏఐటియుసి నాయకులు సంపూర్ణమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలకలం రేపిన నాగుపాము..!

### -చెత్తలోంచి వచ్చి దుకాణంలో దూరిన పాము

### -అప్రమత్తమై కొట్టి చంపిన స్థానికులు

ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త



స్థానికులు చంపిన పాము

పట్టణంలో పాము శుక్రవారం ఉదయం కలకలం రేపింది. స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణంలోని ఉధ్యానశాఖ కార్యాలయం వెనుక వైపునున్న చెత్తాచెదారం నుండి వచ్చిన పాము ఒకటి రోడ్డు డివైడర్ దాటి కొమ్మసాని బాలచంద్రకు చెందిన డాక్యూమెంట్ రైటర్ దుకాణంలోకి దూరడంతో అప్రమత్తమైన స్థానికులు పామును కొట్టి చంపారు. ఇటీవలి కాలంలో మండల కాంప్లెక్స్ ఆవరణం నుండి పాములు నిత్యం బయటకు వస్తుండటంతో బిక్కుబిక్కుమనాల్సి వస్తోందని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పాము కాటుకు ఎవరూ బలికాకముందే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారాలు, ముళ్ల పొదలను శుభ్రం చేయించాలని కోరుతున్నారు.

06ATP27_06ATP27.qxd 22-12-2023 PM 10:20 Page 1



## రథసప్తమి ఉత్సవాల కరపత్రాల విడుదల

### - ఫిబ్రవరి 16న రథసప్తమి సందర్భంగా కళ్యాణోత్సవం

ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త


కరపత్రాలు విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన చోళరాజుల కాలంనాటి సూర్యనారాయణస్వామి ఆలయంలో ఫిబ్రవరి 15, 16 తేదీలు రెండు రోజుల పాటు జరిగే రథ సప్తమి ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆలయ కమిటీ ఛైర్మెన్ సి.చిరంజీవి, కమిటీ సభ్యులు మహేంద్రగౌడ్, బండారు మంజునాథ, తిమ్మప్ప, గ్రామస్థులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆలయంలో వారు రథ సప్తమి వేడుకల కరపత్రాలను విడుదల చేశారు. శోభకృత్‌నామ సంవత్సరం మాఘ శుద్ధ షష్టి ఫిబ్రవరి 15న గురువారం సాయంత్రం 6.30 గంటల నుండి 9 గంటల వరకు మహా గణపతిపూజ, నవగ్రహ, మృత్యుంజయ మూలమంత్ర హోమాలు, మంత్ర పుష్పం, అష్టావధానసేవ, మహామంగళ హారతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రథ సప్తమి శుక్రవారం ఉదయం 5 గంటల నుండి మధ్యాన్నం 12.45 గంటల వరకు షోడశోపచార పూజ, ఈశ్వరునికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, సూర్యునికి మహాసౌర పూర్వక అరుణ రుద్రాభిషేకం, మహామంగళ హారతి అనంతరం ఛాయా ఉష సమేత సూర్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవం, మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ, అయుష్య, రుద్రస్వాకార, మహాసౌర పూర్వక అరుణ, దుర్గా సూక్త హోమాలు, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రథ సప్తమిరోజు ఉదయం 7 గంటల నుంచి 12.30 గంటల వరకు అష్టోత్తర శత క్షీర కుంబాభిషేకం, ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు మహాసౌర అరుణ పూర్వక సూర్య నమస్కారాలు కొనసాగుతాయని వివరించారు.

## వరిపంటలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త


వరిపంటలో దిగుబడిని అంచనా వేస్తున్న అధికారులు

మండలంలోని వేల్పుమడుగు గ్రామంలో వరిపంటలో అధికారులు పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని 510, 1 సర్వే నెంబరులో రైతు దివాకర్‌రెడ్డి పొలంలో సాగు చేసిన వరిపంటలో ఏఓ ఓబిరెడ్డి పర్యవేక్షణలో ఏఎస్ఓ లక్ష్మీనరసింహ శర్మ, విఎస్ఏ ముత్యాలప్ప పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. పొలంలోనే 5ఇంటు5 నిష్పత్తిలో పంటను కోసి నూర్పిడి చేసిన అనంతరం దిగుబడి 8.510 కేజీలు వచ్చినట్లు ఏఎస్ఓ తెలిపారు. ఈ పంటకోత దిగుబడిని ఏఈఓ ఉపేంద్రరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నధానం

బత్తలపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త


అన్నధానం చేస్తున్న సంద్రా దంపతులు

మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్పమాలాధారులకు సంద్రా రామక్రిష్ణ దంపతులు అన్నధానం నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం దేవాలయంలో అయ్యప్ప మూలవిరాట్‌ను పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంద్రా రామక్రిష్ణ, సంద్రా లక్ష్మి ప్రసన్న, సంద్రా చేతనక్రిష్ణ, సంద్రా రోహితలు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నధాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అక్కిం ప్రతాప్, బేకరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోజు రోజుకు ఉద్ధృతమవుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె..!

### -తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రోడ్డుపై రాస్తారోకో

ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త


తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై బైటాయించి ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు


ఆందోళనకారులను బలవంతంగా అరెస్టు చేస్తున్న దృశ్యం

వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె రోజు రోజుకు ఉద్ధృతమవుతోంది. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరుకోగా సీఐటీయూనాయకులతో కలిసి అంగన్‌వాడీలు తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతుంటే ప్రభుత్వంకు చీమకుట్టినట్లు కూడా లేదని వాపోయారు. రోడ్డుపై బైటాయింపు కారణంగా రోడ్డుకు ఇరువైపులా పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో అక్కడికి చేరుకున్న రూరల్ సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలోని పోలీసులు ఆందోళన విరమించాలని ఆందోళనకారులను కోరినా వారు ససేమిరా అనడంతో బలవంతంగా పక్కకు లాగేసి ట్రాఫిక్ క్లియర్‌చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎన్.మధుసూదన్, యూనియన్ నాయకులు కె.ధనలక్ష్మి, పి.జయలక్ష్మి, వరలక్ష్మి, రంగమ్మ, మస్తానమ్మ, లలిత, హైమావతి, శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం దిగివచ్చేంత వరకు ఆగదు అంగన్‌వాడి సమ్మె


అంగన్‌వాడీ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రధాన రహదారిపై నిరసన చేస్తున్న దృశ్యం

మడకశిర టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చేస్తున్న నిరవదిక సమ్మె 11వ రోజుకు చేరింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మడకశిర పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీగా బయల్దేరి వెళ్లి అంగన్వాఆడీలు పోలీస్‌స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారిపై బైటాయించి గంట పాటు నిరసన తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా జిల్లా నాయకులు శ్రీదేవి, తాలూకా నాయకురాలు ఉషా, పద్మలు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ రోడ్డు కిరువైపులా కూర్చోని ఆందోళన చేశారు. పోలీసులు సర్ది చెప్పడంతో తిరిగి ర్యాలీగా పట్టణ వీధుల్లో తమ కోర్కెలు పరిష్కరించాలని గళం విప్పారు. వేతనాన్ని 26వేలు పెంచాలి, ఉద్యోగ భధ్రత తదితరాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల కార్యకర్తలు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర నవశకానికి నాంది

### - రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి

నారాలోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది తరలివచ్చి నవ శకానికి నాంది పలికారని రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. శుక్రవారం యువగళం పాదయాత్రపై మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రకు చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ సభకు విచ్చేసి కార్యకర్తలకు ఉత్సాహాన్ని అందించారని ఈ సభ విజయవంతం కావడంతో వైకాపా నేతల్లో ఓటమి భయం పట్టుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం జనం టిడిపి జనసేన కూటమికి 160 శాసనసభ స్థానాలు 25 అసెంబ్లీ స్థానాల్లో విజయం అందించాలన్నారు. చంద్రబాబునాయుడు దివిజినరీ అయితే జగన్ దిప్రిజినరీ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అహంకారానికి, ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలకు విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించే బాధ్యతను టిడిపి పార్టీ తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ లెక్కల దినోత్సవం

అగళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు

మండల పరిధిలోని ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలలో మ్యాథ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమావేశాన్ని నిర్వహించారు. శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవీంద్ర మాట్లాడుతూ.. ప్రపంచంలో జీరోను కనుగొన్నది రామానుజం అని, గణితం యొక్క ప్రాధాన్యతను ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి రామానుజం అని గణితంలో మంచి మార్కులు సాధిస్తే భవిష్యత్తులో వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణితంలో సక్సస్ అయిన వారు అన్ని రంగాల్లో విజేతలుగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాటప్ప, అలివేలమ్మ, తదితరులు ఉన్నారు.

## మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

బత్తలపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త


విద్యార్థినులకు న్యూట్రిషన్‌పై అవగాహన కల్పిస్తున్న పీడియాట్రిక్ అధ్యక్షులు

మనము తీసుకునే ఆహారంతో వస్తున్న రోగాల నుండి తప్పించుకోవాలంటే మంచి ఆహారాన్ని తయారుచేసుకోవాల్సిన బాధ్యత మనపైనే వుందని ఇండియన్ అకాడమి పీడియాట్రిక్ అధ్యక్షులు కేశవులు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు న్యూట్రిషన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే వుందని, అయితే ఎవ్వరూ దానిని పట్టించుకోవడం లేదన్నారు. అపరిశుభ్రమైన కలుషిత పదార్థాలతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ నాయక్, ఆర్డీటి చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ధశరథ్, సోషల్ వర్కర్ లక్ష్మణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### -కరపత్రాల విడుదలలో రైతు సంఘం నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త


కరపత్రాలను విడుదల చేస్తున్న రైతు సంఘం నాయకులు

ఈనెల 29న జిల్లా కేంద్రం అనంతపురంలో జరిగే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 13వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్, నియోజకవర్గ అధ్యక్షులు డి.సుల్తాన్, ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో శుక్రవారం వారు మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరశిస్తూ పోరాటానికి శ్రీకారం చుట్టడానికి జిల్లా, రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయన్నారు. మూడు నల్ల చట్టాల పేరుతో కేంద్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. రైతులకు సాగునీరు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఇంతవరకు పూర్తీ చేయకపోవడం, రైతులు పండించిన పంటలకు నష్ట పరిహారం కల్పించకపోవడం లాంటి అనేక రైతాంగ సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ ఎం.వి.వరప్రసాద్, నాయకులు తలారి మల్లికార్జున, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర వైకాపాలో లోకల్ వర్సెస్ నాన్‌లోకల్

గుడిబండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త


వైకాపా అసమ్మతి నేతలు కలిసి చర్చిస్తున్న దృశ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ ఎత్తున మారుస్తున్నట్లు ప్రచారం ఊపందుకోవడంతో మడకశిర వైఎస్ఆర్‌సిపిలో లోకల్ వర్సెస్ నాన్ లోకల్ అంశం తెర మీదకు వచ్చింది. ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పేస్వామిపై స్వంత్ర పార్టీ నేతలే అవినీతి ఆరోపణలు చేయడం అసమ్మతి వర్గంగా విడిపోయి జగన్ ము ఉద్దు ఎమ్మెల్యే మాకొద్దు అంటూ జిల్లా ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముందే నినదించే స్థాయి వరకు వెళ్లిందంటే ప్రస్తుత ఎమ్మెల్యేపై ఏ స్థాయిలో అసమ్మతి ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలో మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థిగా తిప్పేస్వామిని తప్పించి స్థానికేతరులకు అవకాశంకల్పిస్తారనే గుసగుసలు వినిపిస్తున్నాయి ఈ క్రమంలో సీనియర్ పాత్రికేయులు బిహెచ్ రాయుడు, మాజీ ఎ ంపిపి ఎల్కే నరసింహప్ప, జడ్పిటిసి భూతరాజు, రిటైర్డ్ ఎఈ శివలింగప్ప, సినీ దర్శకులు ధనరాజ్ తదితరులు దాదాపు 8 మంది వైకాపా దళిత నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఆశిస్తూ ఆశావహులుగా బరిలోకి దిగారు. స్థానికంగా ఉన్న సీనియర్ దళిత వైకాపా నాయకులకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని స్థానికులకు కాకుండా ఇతరులకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే అభ్యర్థులంతా ఏకమై నియోజకవర్గంలోని దళితులను సమీకరించి తిరుగుబాటు చేసే యోజనలో వైకాపా ఆశావహులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే కడపలో జరిగే సమావేశంలో జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తమ నిర్ణయాన్ని విన్నవించడానికి వైకాపా అసమ్మతి నేతలు బయల్దేరి వెళ్లనున్నట్లు సమాచారం. మరిజగన్‌మోహన్‌రెడ్డి ఈ విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## యువగళం-నవశకం విజయవంతం

### - శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి

పెనుకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త


మాట్లాడుతున్న బికె.పార్థసారధి

యువగళం-నవశకం సభ విజయవంత మైందని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.కె. పార్థసారధి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బికె.మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ని యువ నాయకుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని పొలిట్‌బ్యూరో సభ్యులు హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణని ఒకే వేదికపై చూసిన తర్వాత వైఎస్ఆర్ సిపికి ఓటమి భయం పుట్టుకుందన్నారు. ఈ సభ యువగళం ముగింపు కాదు నూతన నవశకం ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలు కొట్టే వరకు సాగేయుద్ధం ఇది అని ఆయన ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి అక్రమాలకు అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు వస్తే ఈ వైకాపా అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుందని మండి పడ్డారు. జగన్‌రెడ్డి అహంకారానికి ఆంధ్రప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధమన్నారు. ఈకార్యక్రమంలో మునిమడుగు వెంకటరాముడు, గుట్టూరు నాగరాజు, ఆదిశేషు, రామచంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం నవశకం సభ విజయవంతం.. వైసీపీ గుండెల్లో రైళ్లు

### - యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి

### - టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

పెనుకొండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త


మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

యువగళం నవశకం సభవిజయవంతం కావడంతో వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. యువగళం ముగింపు సభలో టిడిపి-జనసేన కలయికలు అందరూ ఆశీర్వదించడంతో వైసీపీ నాయకుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని విమర్శించారు. వైసీపీ ఓటమి ఖాయమని రాష్ట్రానికి పట్టిన శని వీడే రోజులు దగ్గర పడుతున్నాయని ఆమె ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి కూటమి అఖండ మెజార్టీతో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేశారని వచ్చే ఎన్నికల్లో యువత వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని వైసీపీ ప్రభుత్వంపై ఆమె మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాధవనాయుడు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాగే చెరువు సర్పంచు నరసింహులు, త్రివేంద్రనాయుడు, బాబుల్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన యువగళం.. దేశం శ్రేణుల్లో నూతన ఉత్సాహం

తాడిమర్రి, డిసెంబర్ 22 ప్రభాతవార్త


గోనుగుంట్ల భూషణ్ (ఫైల్‌ఫోటో)

తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభ విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నిండిందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం నియంతృత్వ నిరంకుశ విధానాలకు నిరసనగా తేదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేసిన పాదయాత్రకు వైకాపా ప్రభుత్వం పెట్టిన ఎన్నో కాంక్షలను దాటుకుని ప్రజాధరణ పొంది విజయగనం జిల్లాలో ముగింపు కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన అశేష జనవాహిని ఇందుకు నిదర్శనమన్నారు. సభ విజయవంతం కావడంతో వైకాపా శ్రేణులు భయం పుట్టుకొందన్నారు. చింతపల్లిలో నిర్వహించిన ముఖ్యమంత్రి పర్యటన వెలవెలబోయిందన్నారు. వందలాది వాహనాల్లో టిడిపి సభకు రావడం హర్షనీయమన్నారు. టిడిపి ఏ కార్యక్రమం చేసినా ప్రజలు బ్రహ్మరతం పడుతున్నారని, ఇందుకు ఆయన ప్రజలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దివ్యదర్శనం

మడకశిర డిసెంబర్ 22 ప్రభాతవార్త;

రోళ్ల మండలపరిధిలోని కొత్త తిరుపతిలో వెలసిన శ్రీదేవి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు జి.గోవిందరాజు తెలిపారు. తెల్లవారుజామున 3గంటలకు సప్రభాత సేవ, అనంతరం పంచామృతాభిషేకము, ఆరాధన, అలంకార నైవైధ్యము, శాత్తుమొరై మరియు మహామంగళ నీరాంజనం ఉదయం 6 గంటలకు శ్రీవారి ప్రాకారోత్సవము పూజలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఉత్తరా ద్వారంలో శ్రీవేంకటేశ్వస్వామి దివ్యదర్శనము ఉంటుందని ఆయన తెలిపారు. కావున భక్తులు ఇదే ఆహ్వానంగా భావించి పూజలలో పాల్గొని ఉత్తరా ద్వారంలో స్వామిని దర్శించి మహామంగళ హారతి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## ఘనంగా శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలు

గుత్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త


విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం శ్రీనివాసరామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ వికె పద్మావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, రాధికలు నివాళులు అర్పించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన సుష్మిత, సాయితేజశ్విని, యశ్మిత్‌లకు యాజమాన్యం ట్యాబ్‌లను, స్మార్ట్‌వాచ్‌లను అందచేశారు. అదేవిధంగా రజాపురం గ్రామంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన గణితశాస్త్ర ఎగ్జిబిషన్‌ను ఎంఇఒ రవినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉషారాణి, వైస్‌ప్రిన్సిపల్ విజయ, హరిప్రియలు ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అదేవిధంగా బేతాపల్లిలోని ఉన్నత పాఠశాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహించి విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి ఉపాధ్యాయులు ఓబులపతి, సులోచన, రామకృష్ణ, సాధన, తదితరులు బహుమతులు అందచేశారు. పెన్షనర్ల కార్యాలయంలో అబూబకర్, కుళ్లాయిబాబు, స్వర్ణాంబలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## దొంగే దొంగ దొంగ అంటున్న రామగిరి వైఎస్ఆర్‌సిపి నేతలు

### - కొందరు అధికారులతో కలిసి ప్రభుత్వ భూమినిపై గద్దల్లా వాలిన వైకాపా ప్రజాప్రతినిధి

రామగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త


మాట్లాడుతున్న టిడిపి నేతలు

ఎకరాకు 50వేల వరకు వసూలు చేశారని ఇప్పటి వరకు రెండు కోట్లు ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ప్రముఖ పేపర్‌లో ప్రచురితమైతే వీటిపై సంజాయిషీ ఇవ్వకుండా కళ్లుండి కళ్లులేని కబోదులా పరిటాల కుటుంబంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని రామగిరి టిడిపి నేతలు పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. వైకాపా నేతల తీరు ఎలా ఉందంటే దొంగే దొంగదొంగ అన్నట్టుగా ఉందని వారు పేర్కొన్నారు. ఇసుక అమ్ముకున్నారు హౌసింగ్‌లో అవినీతి నీరు చెట్టులో అవినీతి అంటున్నారు మీరు గత 4 సంవత్సరాల 7 నెలలు అధికారంలో ఉండి ప్రతిపక్షంలో ఉండే నాయకులను కేసులతో ఇబ్బంది పెట్టే మీరు అవినీతిపై చర్య తీసుకోకుండా ఏం చేస్తున్నారని అడుగుతున్నామన్నారు. ఈ మండలంలో కుప్పంతోపాటు పోటీపడి ఎమ్మార్వో, ఎంపిడిఓ, వ్యవసాయ ఆఫీసును బిసి గురుకుల పాఠశాలలను పోలీస్‌స్టేషన్లను, కాలేజీలను, కార్మిక భవనాలను ఇంకా చాలా ఆఫీసులను నిర్మిస్తే అభివృద్ధి కార్యక్రమాలకు ఇసుక తోలితే అది ఇసుక మాఫియానా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్‌నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటరాముడు, బిసి సెల్ కార్యదర్శి చిత్తరంజన్, రైతు సంఘం అధ్యక్షులు అక్కులప్ప, ఎస్సి సెల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పోతన్న, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు నాగేష్‌నాయుడు, ఎస్టీ సెల్ నాయకులు శ్రీరాంనాయక్, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు తదితరులు మాట్లాడారు.

## ఎలక్ట్రికల్ లోకో షెడ్‌కు జిఎం అవార్డు

గుత్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



జిఎంతో అవార్డులు తీసుకుంటున్న దృశ్యం

పట్టణంలోని రైల్వే డీజిల్ షెడ్‌గా కొనసాగుతూ ఎలక్ట్రికల్ లోకో షెడ్డుగా రూపాంతరం చెందిన నేపథ్యంలో కార్మికుల నైపుణ్యతను గుర్తించి దక్షిణమధ్య రైల్వే జిఎం అవార్డులను ప్రకటించింది. ఈ మేరకు గుత్తి షెడ్డుతో పాటు విజయవాడ షెడ్డును సంయుక్తంగా ఉత్తమ షెడ్లుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో 68వరైల్వే వీక్‌వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం సికింద్రాబాద్‌లో జరిగినకార్యక్రమంలో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ చేతుల మీదుగా గుంతకల్లు డిఎంఆర్ మనీష్‌అగర్వాల్, గుత్తి షెడ్ సీనియర్ డిఎంఇ రమేష్‌లు అవార్డులుఅందుకున్నారు. గుత్తి డీజిల్‌షెడ్ 60 వసంతాలు పూర్తి చేసుకుని దేశంలో తొలి డీజిల్ లోకో షెడ్‌తో పాటు ఎలక్ట్రికల్ ఇంజన్లను మరమ్మతు చేయడం అభినందనీయమని జోన్ అధికారులు పేర్కొన్నారు. ఈఘనత గుత్తి షెడ్డుకే దక్కుతుందన్నారు. అదేవిధంగా డీజిల్ షెడ్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసులు మెకానికల్ విభాగంలో జిఎం అవార్డు పొందారు. ఈ సందర్భంగా డిఎంఇ ప్రమోద్, మెకానికల్ ఇంజనీర్ మనోజ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ ప్రభుదాస్‌లు కార్మికులను అభినందించారు.

## 25 నుండి మండలంలో అడుదాం ఆంధ్రా కార్యక్రమం

అమరాపురం,డిసెంబర్ 22,ప్రభాతవార్త:


మాట్లాడుతున్న ఎంపిడిఓ దృశ్యం

మండల పరిధిలోని అన్ని సచివాలయాలలో ఈ నెల 25 నుండి అడుదాం ఆంధ్రా టోర్నమెంట్‌లను ప్రారంబించనున్నట్లు ఎంపిడిఓ మునిస్వామి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు 25 న్డుఇ ప్రారంభమయ్యే కార్యక్రమానికి జడ్పిటిసి,ఎంపిపి,వైస్ ఎంపిపిలు,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు,కో అప్షన్ మెంబర్లు,వార్డు మెంబర్లు మరియు ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని సచివాలయ పరిధిలో సంబంధిత గ్రామ కార్యదర్శి సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాలంటీర్లు విధిగా పాల్గొనలన్నారు.అమరాపురం హేమావతి పిహెచ్‌సి పరిధిలోని సచివాలయంలో నిర్వహించే ఈ టోర్నమెంట్ సంబంధిత వైద్య సిబ్బంది విదిగా పాల్గొనాలని ప్రతమ చికిత్స ఆటగాళ్లకు నిర్వహించాల్సి ఉంటుదని దినిపై డాక్టర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వామి మండల పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

గోరంట్ల,డిసెంబర్ 22,ప్రభాతవార్త:


అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

పట్టణంలో థామర వోద్దున వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానంలో శుక్రవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవంలో అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజ హోమ కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం సాయంత్రం నుండి అయ్యప్ప స్వామిని పట్టణ పురవీదుల్లో చక్కబజనలతో భారీసంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని ఊరేగించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి,గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేనాయక్,మాజీ ఏపి ఎన్జీఓ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి,మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప,మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి (సమర),పట్టణ అధ్యక్షులు ధనుంజయరెడ్డి,పాటూరి లక్ష్మీరెడ్డి,గురుస్వాములు,స్థానిక ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు వైకుంఠ ఏకాదశి మరియు ముక్కోటి ద్వాదశి కార్యక్రమం

**అమరాపురం,డిసెంబర్ 22,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శనివారం వైకుంఠ ఏకాదశి మరియు ముక్కోటి ద్వాదశి కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనిధి బట్టర్ మరియు ఆర్య వైశ్య సంఘం వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి అభిషేకం,విశేష పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్నిం విజయవంతం చేయాలని వారు కోరారు.

## వైభవంగా గల్లే మారెమ్మదేవి ఉత్సవాలు


ఉత్సవాల దృశ్యం

**అమరాపురం,డిసెంబర్ 22,ప్రభాతవార్త:** మండల పరిధిలో చిట్టినడుకు గ్రామం నందు శుక్రవారం వైభవంగా గల్లే మారెమ్మ దేవి ఉత్సవాలను నిర్వహించారు.గ్రామంలో ఎస్సీ కాలనీ యందు గల్లే మారెమ్మ దేవి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారికి ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి ఉత్సవాలను నిర్వహించారు.గల్లే దగ్గర విశేష పూజలను నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.అదేవిధంగా పేద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కాలనీ వాసులు నిర్వహించి ఏర్పాటు చేశారు.

08ATP27_08ATP27.qxd 22-12-2023 PM 11:50 Page 1



## కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు స్థల సేకరణ ప్రణాళికలు వేగవతం చేయండి

### -జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:**


సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా నందు కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ కొరకు కార్యాచరణ ప్రణాళికలు వేగవంతంగా సిద్ధంగా చేయాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం


హాజరైన సంబంధిత శాఖల అధికారులు

ను కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా వ్యవసాయల సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సమావేశం అజెండాలోని అంశాలను ప్రభుత్వానికి సమర్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తద్వారా రైతుల సమస్యలుఎ పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. జిఆల్లలో ఎరువుల కొరత లేకుండా చూడాలని, జగనన్న పాలవెల్లువపై పాడిరైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, రాబోయే బ్యాంకర్ల సమావేశంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై విరివిగా రుణాలు అందజేయడానికి చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఉపయోగపడాలన సంకల్పంతో అనేక పథకాలను రైతుభరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నదన్నారు. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను కూడా సరఫరా చేస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో 32 మండలాలకుగాను ప్రభుత్వం 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని, మిగిలిన11 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని గత నెలలో తీర్మాణించడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటా రమణారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా రైతులు లబ్ధి పొందే విధంగా ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని, పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు రైతులకు చేరువ చేసేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. పొట్టేళ్ళు, కోళ్ళ పెంపకం, పిగ్గరీ వంటి వాటిని అభివృద్ధి చేసేందుకు రైతులకు బ్యాంకుల ద్వారా ఋణ సౌకర్యం కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎంఐపి పిడి సుదర్శన్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి డా.శుభదాస్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఇ మురళీ, మైనర్ఇరిగేషన్ ఇఇ గంగాధర్, ఎపిఎస్‌పి డిసిఎల్ డిఇ, కదిరి వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్ర వేత్తలు డా.చంద్రాయుడు, డా.వేమన, డాట్ సెంటర్ శాస్త్రవేత్త డా.రవికిషోర్, రైతు సభ్యులు టి.హనుమంత రెడ్డి, పి.కేశవరెడ్డి, కె.రవిచంద్రారెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పి.వి.రావు 18వ వర్ధంతి

**కొత్తచెరువు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**


పి.వి.రావుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన కొత్తచెరువులోని విజయ నగర కాలనీ నందు పి.వి.రావు 18వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, పి.వి.రావు మన జాతి హక్కుల కోసం తుది శ్వాస వరకు అలుపెరగని పోరాటం చేశారని, ఆయనను ప్రతి ఒక్కరూఘనంగానివాళులర్పించాలన్నారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయులు, మాలమహానాడు నాయకులు శ్రీరాములు, చంద్రాయుడు, నాగలక్ష్మి, మునిలక్ష్మి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు హిందూపురం రానున్న కేంద్ర కమ్యునికేషన్ శాఖ మంత్రి

**పుట్టపర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఈ నెల 23, 24 వ తేదీలలో హిందూపురం నియోజకవర్గంలోని వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి కేంద్ర కమ్యునికేషన్ శాఖ మంత్రి దేవ్‌సిన్హ్ చౌహాన్ రానున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన శనివారం ఉదయం బెంగుళూరు నుండి బయలుదేరి ఉదయం 11:00 గంటలకు హిందూపురంలోని కిరికెరా పంచాయతీ నందు వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో మధ్యాహ్నం 01:00 గంటవరకు పాల్గొంటారన్నారు. అనంతరం మధ్యాహమ్నం 02:30 గంటల నుండి హిందూపురం మండలం పాలకుంటగ్రామ పంచాయతీ నందు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం రోడ్డు మార్గం ద్వారా పుట్టపర్తికి చేరుకుంటారన్నారు. ఆరోజురాత్రి పుట్టపర్తిలో బస చేసి 24న ఉదయం లేపాక్షి గ్రామ పంచాయతీ నందు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మధ్యాహ్నం చిలమత్తూరు గ్రామ పంచాయతీ నందు 02:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పాల్గొంటారాన్నరు. అనంరతం రోడ్డు మార్గం గుండా బెంగుళూరు బయలుదేరి వెళతారని తెలియజేశారు.

## ఘనంగా జాతీయ వినియోగ దారుల దినోత్సవం

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

డిసెంబర్ 24వ తేదిన జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం అంశంగా ఈ కామర్స్ డిజిటల్ వర్తకం వినియోగదారుల రక్షణ అన్న అంశంను ప్రజలు, వినియోగదారులకు అవగాహన కల్పించడానికి సదస్సులు ఏర్పాట్లు చేస్తున్నట్లు 24వ తేది ఆదివారం అనంతపురంకలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్ ్స హాల్‌లో సదస్సు ఉంటుందని అందుకు సంబంధించిన పోస్టర్లను చల్లా కాంప్లెక్స్‌లో జిల్లా గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా క ఇషోర్ చౌదరి ఈ సంవత్సరం తీమ్ ఈ కామర్స్ డిజిటల్ పైన అవగాహన చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో లింగప్రసాద్, ఫుడ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు జి.మల్లికార్జున, రోజ్లీ రాజేష్, మల్లికార్జున స్వామి, మహిళ వినియోగదారుల సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, బిఎస్ఎన్ఎల్ నారాయణ, ఓబుళరాజు, తప్పాల్ బాబా తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదలచేస్తున్న దృశ్యం

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**


కార్యక్రమంలో హనుమంతరాయ చౌదరి

మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్ వడ్డే తిమ్మరాజు ఆహ్వానం మేరకు ఆయన మనుమరాలు వేదశ్రీ కేశఖండన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయనతోపాటు మైనార్టీ నాయకులు షామీర్, మునీర్‌ఖాన్, ఇటుకల రామాంజినేయులు, వన్నూరుస్వామి, భార్గవ్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉషాశ్రీచరణ్‌పై అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం

### - రాస్తారోకో స్తంభించిన ట్రాఫిక్ - మంత్రి చేతగాని మాటలు వద్దు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**


నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

11వ రోజు సమ్మె కొనసాగిస్తూ అంగన్‌వాడీ కార్మికులు శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణములో అంగన్వాడీ కార్యకర్తలు తహశీల్దార్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా టి సర్కిల్‌లో రాస్తోరోకో నిర్వహించారు. అంగన్‌వాడీ మహిళలు ముఖ్యమంత్రి జగన్, మంత్రి ఉషాశ్రీ చరణ్ గోవిందా గోవింద అంటూ ప్రజలకు పాటపాడుతూ తమ బాధలను వివరిస్తూ పాటపాడుతూ ప్రజానీకాన్ని ఆలోచించే విధంగా పాట ద్వారా గుర్తు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే అంగన్‌వాడీ వర్కర్స్ మినీ వర్కర్స్ హెల్పర్స్ వేతనాలు పెంచాలి, గ్రాట్యూటి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అమరావతిలో ప్రెస్ మీట్‌లో మాట్లాడినటువంటి అంశాలు అంగన్‌వాడీలకు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

## సమయాన్ని వృథా చేయకుండా చదువుకోండి

### - విద్యార్థులకు బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి సూచన - సొంత ఖర్చులతో ప్యాడ్లు, కంబాక్సులు పంపిణీ చేసిన డిడి, దాత మల్లేష్

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**


సొంత ఖర్చులతో ప్యాడ్లు, కంబాక్సులు పంపిణీ చేసిన డిడి, దాత మల్లేష్

కళ్యాణదుర్గంలో బిసి కళాశాల హాస్టల్‌లో శుక్రవారం డివిజన్ పరిధిలోని బిసి హాస్టల్ పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ- శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా బిసి హాస్టల్‌లో చదువుతున్న 628 మంది పదో తరగతి విద్యార్థులు అంతా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులోభాగంగా డివిజన్ స్థాయిల్లో ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, మొదటి రోజు తాడిపత్రి డివిజన్, రెండో రోజు అనంతపురం డివిజన్‌లో మూడవ రోజు ఆఖరి రోజు కళ్యాణదుర్గం డివిజన్‌లో నిర్వహించామనానరు. హాస్టల్‌లో టూటర్లను ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామనానరు. అలాగే స్లిమ్ టెస్టు కూడా నిర్వహిస్తామన్నారు. మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయని, ఆ పరీక్షలకు ఒత్తిడి లేకుండా సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు.

## వికసిత్ సంకల్ప యాత్ర

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వికసిత్‌సంకల్ప యాత్ర నిర్వహించారు. అందులో భాగంగా 1947-2047 (వంద సంవత్సరాలు సందర్భంగా) కేంద్ర ప్రభుత్వ పథకాలు, ద్వారా దేశం అభివృద్ధి చెందింది. ప్రస్తుతం భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న దేశం కాదు.. అభివృద్ధి చెందిన దేశంగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎంవి.శేషయ్య, సూర్యనాగిరెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీధర్, రవిశంకర్, అధ్యాపకులు, శశికిరణ్, శ్యాం ప్రసాద్ హరిచంద్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మడకశిర డిసెంబర్ 22 ప్రభాతవార్త;**

వైకాపా రాష్ట్ర కార్యదర్శి వైసి.గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్య ంలో వారి స్వగృహం నందు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 51వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి కేక్‌ను అందరికి పంచిపెట్టారు. అనంతరం వైసి.గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కీ।।శే।।వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మరణం తరువాత మరణాన్ని తట్టుకొని వైఎస్ఆర్ పార్టీని స్థాపించి విమర్శలను సవాళ్లను ఎదుర్కొని జైలు జీవితం గడిపి పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి ప్రజల కష్టాలను తెలుసుకొని ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడు మన జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో వైజి.నందన, న్యాయవాది గోపినాథ్, మాజీ కన్వీనర్ చౌడరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మాజీ ఎంపిటీసి వెంకటరంగారెడ్డి, బ్రెడ్ల నాగరాజు, సురంగాల నాగరాజు, రఘు, తిమ్మప్ప, మధు, బాలరాజు, చంద్ర, కాంతరాజు, నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, క్రిష్టారెడ్డి, బాబు, చంద్రశేఖర్‌రెడ్డి, రమేష్ నాయుడు, నాగేష్, నరేష్, ధనుంజయ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న వైసి.గోవర్ధన్‌రెడ్డి

## ఆడుదాం ఆంధ్ర క్రీడలను విజయవంతం చేయాలి

### -సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

**పుట్టపర్తి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అబిషేక్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులతో ఈ నెల 26 చేపట్టదలచిన ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్‌ను గ్రామ వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ శివారెడ్డి, జిల్లా క్రీడ సాధికారత అధికారి ఉదయ్‌భాస్కర్‌లతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, 15 యేళ్ళ పైబడిన అన్ని వయస్సుల వారిని క్రీడలలో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక ధృఢత్వం, ఆనాందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం ఈ క్రీడలు నిర్వహిస్తోందన్నారు. పురుషులు, మహిళల కోసం క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ 5 విభాగాల్లో వేరువేరుగా, గ్రామ, వార్డు సచివాలయాలు, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దానిలో ఏర్పాటు చేసిన టీముల సంఖ్యను, వివరాలను సేకరించారు. ప్రతి సచివాలయ పరిధిలో 5 క్రీడాంశాలలో రెండి టీములను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా ప్రజాప్రతినిధులో అధకిఆరులు సమన్వయం చేసుకొని సమిష్టిగా విజయవంతం చేయాలని కోరారు.

## ఆడుదాం ఆంధ్రా అటలు కార్యక్రమంపై సమీక్షా సమావేశం

**బ్రహ్మసముద్రం డిశంబర్ 22 ప్రభాతవార్త,**


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ దాసానాయక్

అడుదాం అంధ్రా అటలు కార్యక్రంపై సమీక్షా సమావేశం ఎంపిడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడీఓ దాసానాయక్ పీఈటీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రంలో అడుదాం అంధ్రా అటలు అడడానికి అప్లేచేసుకొన్న యువతను టీంలుగా తయారుచేసి అటలు సజావుగా నిర్వహించేలా చూడాలని అన్నారు. ఈ నేల 26 తేదీన మంగళవారం జరిగే అడుదాం అంధ్రా అటలు క్రీడాస్థలాన్ని ఎంపిడీఓ దాసానాయక్, అచ్యుత్‌నంద, పంచాయితీ కార్యదర్శి మురళి పరిశీలించారు.

## రూపనగుడి వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు - ఎన్.ప్రతాపరెడ్డి

**బళ్లారి, డిసెంబర్22, ప్రభాతవార్త;**


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ఎన్.ప్రతాపరెడ్డి

బళ్లారి తాలూకా రూపనగుడి గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారంనాడు జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా జరపనున్నట్లు మాజీ బుడా ఛైర్మన్ ఎన్.ప్రతాపరెడ్డి తెలిపారు. గురువారంనాడు తన కార్యాలయంలో పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన రూపనగుడిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి విశిష్టమైన ప్రాచుర్యం ఉన్నది. తన సొంత ఖర్చుతో ఆలయం అభివృద్ధి కార్యంలో పాలు పంచుకున్నట్లు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తమ ఆరాధ్యదైవంగా కొలిచే శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర దేవదాయశాఖ అధికారులు కూడా దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు చెప్పారు. దేవస్థానం సమీపంలో చుట్టుపక్కల గ్రామాల నిరుపేద ప్రజల అనుకూలం కోసం వారి పిల్లల వివాహాల కోసం ఒక కళ్యాణ మండపం నిర్మిస్తున్నట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశినాడు విశేష పూజలు, ప్రసాదం వితరణ చేస్తున్నట్లు, భక్తులు స్వామివారిని దర్శనం చేసుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలో తమ సాయి సర్వీస్ ట్రస్టు నేతృత్వంలో కేన్సర్ సంబంధిత వ్యాధుల నిర్ధారణకు పరీక్షల శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు, అలాగే హృద్రోగ సమస్యలతో బాధపడే వారికి కార్డియాక్ పరీక్షల శిబిరం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రి వైద్యుల్ని సంప్రదించినట్లు, శిబిరంలో వారు పాల్గొని ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో బళ్లారిలో ఉద్యోగమేళాను ఏర్పాటు చేస్తున్నట్లు, వివిధ ప్రముఖ ప్రయివేట్ కంపెనీలను ఆహ్వానించి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు, జాబ్‌మేళాలలో జిల్లాలోని యువతీ యువకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## రైతుల సమస్యలకు పరిష్కారం పోరాటం వల్లే సాధ్యం

### - ఏఐకేకేఎంఎస్ సమ్మేళనంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.నాగమాళ్



ఏఐకేకేఎంఎస్ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న వి.నాగమాళ్

**బళ్లారి, డిసెంబర్22, ప్రభాతవార్త;**

నగరంలోని గాంధీ భవన్‌లో ఏఐకేకేఎంఎస్ రైతు సంఘం బళ్లారి తాలూకా సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.నాగమాళ్ తాలూకాలో రైతులు ఉద్యమం చేపట్టడంలో తమ సంఘం ముందున్నదని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటాల నుంచి మాత్రమే సాధ్యమని చెప్పారు. రైతుల అన్ని పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించి చట్టబద్ధం చేయాలని, తాలూకాలో భగర్‌హుకుం సాగుబడిదారులకు సాగు భూములకు సంబంధించి హక్కు పత్రాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కరువు పీడిత ప్రాంతాల్లో వైజ్ఞానిక సమీక్ష జరిపి, తక్షణమే కరవు పరిహార కార్యం నిర్వహించాలని తెలిపిన ఆయన, రైతుల పంటలను నిరంతరం కొనుగోలు చేసేందుకు వీలుగా తాలూకాలో రివాల్వింగ్ ఫండ్‌ను స్థాపించి బళ్లారిలో ప్రభుత్వంచే ఎండుమిరప కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతుల పంపుసెట్లకు మీటర్ అమరిక పద్ధతిని ఉపసంహరించాలి. నరేగా యోజన కింద 200 పనిదినాలతో పాటు రూ.600 కూలీ ధర ఇవ్వాలని నగర, పట్టణాలకు కూడా ఈ యోజనను విస్తరించాలని డిమాండ్ చేశారు. సమ్మేళనంలో జిల్లా అధ్యక్షుడు గోవిందు, కార్యదర్శి గుర్లల్లి రాజా ప్రసంగించారు. ఇదే సందర్భంలో నూతన తాలూకా సమితి పదాధికారుల ఎంపిక జరుగగా, 90 మందితో కూడిన కౌన్సిల్ సభ్యులతో సమితిని ఎంపిక చేశారు.

## నగరంలోని కొన్ని రోడ్లపై భారీ వాహనాల సంచారం నిషేధం

### - జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా


జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

**బళ్లారి, డిసెంబర్22, ప్రభాతవార్త;**

నగరంలో ఇటీవల చేపట్టిన రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు జరగనున్న దృష్ట్యా వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని సార్వజనికుల హిత దృష్టితో సుగుమ సంచారానికి వీలు కల్పించే ఉద్దేశ్యంతో నగరంలోని కొన్ని రోడ్లపై భారీ వాహనాల సంచారాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు అందజేసిన నివేదికను పరిశీలించి రోడ్డు భద్రతా సమితి తెలిపిన ప్రకారం సిరుగుప్ప వైపు నుంచి బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు, లారీలు వాల్మీకి సర్కిల్, అంబేడ్కర్‌నగర్, మోతీ సర్కిల్, ఏపీఎంసీ మీదుగా రాకపోకలు సాగించాలి. బెంగళూరు, చెల్లకేరే వైపు నుంచి అనంతపురంకు సంచరించే లారీలు, వాహనాలు నగరంలోని అనంతపురం బైపాస్ రోడ్డు, పీడీ హళ్లి మీదుగా సంచరించాలని తెలిపారు. బెంగళూరు, చెల్లకేరే, బళ్లారి మీదుగా హొస్పేట వైపుకు వెళ్లే వాహనాలు నగరశివారులోని హొస్పేట బైపాస్ రోడ్డు మీదుగా రాకపోకలు సాగించాలని ఆదేశించారు. కర్నూలు, ఆలూరు వైపు నుంచి బళ్లారి మీదుగా హొస్పేటకు వెళ్లి వచ్చే వాహనాలు క్షేత్రగుడి, పీడీహళ్లి, అనంతపురం బైపాస్ రోడ్డు, హొస్పేట రోడ్డు బైపాస్ మీదుగా సంచరించాల్సి ఉంటుంది. చెల్లకెరే మీదుగా బెంగళూరుకు వెళ్లే వాహనాలు హొస్పేట రోడ్డు బైపాస్ మీదుగా రాకపోకలు కొనసాగించాలి. తోరణగల్, కుడితిని వైపు నుంచి సిరుగుప్ప వైపుకు వెళ్లే వాహనాలు సుధాక్రాస్, ఓపిడీ సర్కిల్, ఇన్‌సెంటరీ రోడ్డు, వాల్మీకి సర్కిల్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. తోరణగల్, కుడితిని వైపు నుంచి మోకా, ఆలూరు, కర్నూలు వైపుకు వెళ్లే వాహనాలు హొస్పేట బైపాస్, అనంతపురం బైపాస్, పీడీహళ్లి, క్షేత్రగుడి మీదుగా సంచరించాలి. పైన పేర్కొన్న మాదిరిగా భారీ వాహనాల రాకపోకల మార్గం మార్చిన ఆదేశంలో సూచించిన మేరకు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సంచారం కొనసాగించాలని తెలిపారు.

## బళ్లారి జిల్లాలో కోవిడ్ బూతం.....

### - వెలుగులోకి వచ్చిన నాలుగు కేసులు..... ఆందోళన లేదంటున్న ఆరోగ్యశాఖ..... - చికిత్సకు సిద్ధమైన ఏర్పాట్లు


బళ్లారి విమ్స్ ఆస్పత్రి (ఫైల్ ఫోటో)

**బళ్లారి, డిసెంబర్22, ప్రభాతవార్త;**

దేశంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో బళ్లారి జిల్లాలోనూ కోవిడ్ వైరస్ సోకిన నాలుగు కేసులు వెలుగులోకి వచ్చాయి. దీంతో అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం, జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారుల్ని అవసరమైన పరీక్షలు, చికిత్స, ప్రత్యేక విభాగం ఏర్పాటుకు సూచనలు చేసింది. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కరోనా ప్రబలడంతో ప్రజల్లో భీతి నెలకొంది. రాష్ట్రంలో క్రమంగా కోవిడ్ కేసులు అధికమవుతుండడంతో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండురావు ఆయా జిల్లాల వైద్యాధికారులతో వర్చువల్ విధానం ద్వారా కోవిడ్ కేసులు పెరగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అన్ని జిల్లా ఆస్పత్రుల్లో కోవిడ్ పరీక్షా కేంద్రాలు తెరవాలని, ఆస్పత్రుల్లో తప్పనిసరిగా మాస్కులు ధరించేలా ప్రజలకు సూచనలు చేయాలని చెప్పారు. వైరస్ సోకిన వారికి చికిత్స కోసం ప్రత్యేక విభాగాలు ప్రారంభించి కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థను కల్పించాలని తెలిపారు. ఈ నేపథ్యంలో బళ్లారి జిల్లాలోనూ వారం రోజుల వ్యవధిలో నలుగురికి కోవిడ్ సోకినట్లు తెలిసింది. వారి వివరాలు తెలియనప్పటికీ ఇప్పటికే చికిత్స కేంద్రాలకు వారిని తరలించి వారి ప్రయాణ ట్రాక్‌ను విచారణ చేస్తున్నట్లు సమాచారం. వైరస్ సోకిన వారిని ప్రస్తుతం హోం ఐసోలేషన్ చేసి చికిత్స అందిస్తున్నట్లు జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. జిందాల్ స్టీల్ ప్లాంట్‌లోనూ మరొక కోవిడ్ కేసు బయట పడడంతో వైరస్ సోకిన వ్యక్తిని తక్షణం ఐసోలేషన్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు, అతడి ట్రావెల్ ట్రాక్‌ను కూడా శోధిస్తున్నట్లు చెప్పారు. బళ్లారి జిల్లా ఆస్పత్రిలో కోవిడ్ బాధితులకు చికిత్స కోసం ఇప్పటికే 10 పడకలు సిద్ధం చేసినట్లు, నిమిషానికి 5 లీటర్ల ఆక్సిజన్ సమకూర్చే ఆక్సిజన్ యూనిట్, లిక్విడ్ యూనిట్‌లను సిద్ధపరిచినట్లు, ఔషధాల కొరత లేదని, కోవిడ్ వైరస్ పట్ల ప్రజలు ఆందోళన చెందవద్దని, జిల్లా సర్జన్ డాక్టర్ ఎన్.బసారెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 60 సంవత్సరాలు పైబడిన ప్రజలు తప్పనిసరిగా మాస్క్ ధరించి సంచరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు, ఈ నేపథ్యంలో అవసరమైన జాగృతిని కల్పించే దిశలో జిల్లా యంత్రాంగం, జిల్లా ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.

## ఎస్సై పరీక్ష ఫలితాల్లో ర్యాంకు సాధించిన కెఎస్ తండా రమేష్

**గుడిబండ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**


కెఎస్ తండా రమేష్

మడకశిర నియోజకవర్గంలోని గుండుమల పంచాయితీ కెఎస్ తాండ గ్రామానికి చెందిన నారాయణ్‌నాయక్ క ఉమారుడు నేనావత్ రమేష్ ఇటీవల విడుదల చేసిన ఏపి ఎస్సై పరీక్షా ఫలితాల్లో ర్యాంకు సాధించి ఎస్సైగా అర్హత పొందాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎస్ఐగా అర్హత పొందిన రమేష్ అభినందించారు.

